e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 11-10-2025 సంపుటి : 1 సంచిక :117 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## రక్షణ ఖర్చు పెంచరా?

## నాటో నుంచి స్పెయిన్‌ను బహిష్కరించండి

రక్షణ ఖర్చు పెంచడం లేదంటూ స్పెయిన్‌పై ట్రంప్ ఆగ్రహం

నాటో కూటమి నుంచి స్పెయిన్‌ను బహిష్కరించాలని సూచన




## ఆ విమానం కూలిపోవడడానికి కారణం మేమే: పుతిన్

అజర్‌బైజాన్ విమాన ప్రమాదంలో రష్యా పాత్రపై పుతిన్ తొలిసారి అంగీకారం



గతేడాది అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కూలిపోయిన ఘటనలో తమ వైమానిక దళం పాత్ర ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ మిగతా 2లో

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ

ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం సంభవించింది.



ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. మిందనోవా ద్వీపంలో రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.4తో భూమి కంపించినట్టు అధికారులు తెలిపారు. భూకంపం నేపథ్యంలో ఫిలిప్పీన్స్‌లో మిగతా 2లో

## అన్నపర్రు బీసీ హాస్టల్ ఘటన..

## మంత్రి సవిత ఆరా..



- విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు.
- హాస్టల్‌లో మిగిలిన విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండమన్నారు.
- గుంటూరు జిల్లా అన్నపర్రు బీసీ హాస్టల్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై మంత్రి సవిత ఆరా తీశారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని మంత్రి సవిత అధికారులను మిగతా 2లో

## విశాఖను ముంబై తరహాలో

# అభివృద్ధి చేస్తాం

అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు

పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం

ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు చాలా చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడకుండా చేయగలిగామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకురాగలిగామని పేర్కొన్నారు.

ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తావని ధీమా వ్యక్తం చేశారు.

పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు.


**రూ. 1,14,824 కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!**

**విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతాం**

**గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం**

**వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు చాలా చేశాం**

అమరావతి: వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు చాలా చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూత పడకుండా చేయగలిగామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో



అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ ద్వారా కేటాయించాలని నిర్ణయించారు.

## మెడికల్ కాలేజీల

## ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం



- పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుడితే, ప్రైవేటీకరణ ద్వారా వాటిని సీఎం చంద్రబాబు పేదలకు దూరం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- "ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజా సంఘాలతో కలిసి 175 నియోజకవర్గాల్లో శుక్రవారం నుంచి వైఎస్సార్‌సీపీ 45 రోజుల పాటు గ్రామ స్థాయి వరకూ ప్రజా ఉద్యమం చేపడుతుంది

పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుడితే, ప్రైవేటీకరణ ద్వారా వాటిని మిగతా 2లో

## మా హయాంలో 17 కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాం

**ఆధునిక దేవాలయాలను అమ్మేస్తున్నారు**

చంద్రబాబూ చరిత్రహీనుడిగా మిగిలిపోతావ్

ఈ దారుణాలను గవర్నర్‌కు వివరిస్తాం

గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కి అప్పగిస్తే పేదవాడి వైద్యానికి భరోసా ఎక్కడ?

కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి నాబార్డు నిధులున్నాయి.. సెంట్రల్ అసిస్టెన్స్ కూడా..



రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు అవసరమైన ఖర్చు రూ.8 వేల కోట్లు. ఇందులో రూ.3 వేల కోట్లను మా హయాంలోనే మిగతా 2లో

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టండి



ఎర్రవల్లిలో పార్టీ నేతలతో కీలక భేటీలో కేసీఆర్ ఆదేశం

'స్థానికం'వాయిదా నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై చర్చ

త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించే యోచన

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన జీవో-9పై హైకోర్టు స్టే ఇవ్వడం, ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపేసిన నేపథ్యంలో మిగతా 2లో

## ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది...

## పాత విధానంలోనే కొనసాగించాలి

**ప్రైవేట్ బీమా ముసుగులో పథకాన్ని నీరుగార్చుతున్నారు**

ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోందన్న షర్మిల

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆరోగ్య బీమాను మిగతా 2లో

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ

## రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ వేదికగా పోరాడాలని రేవంత్ కు సవాల్

కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్

ఢిల్లీ పోరాటంలో కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటన

జోర్డాన్‌లో చిక్కుకున్న వలస కార్మికుల ఆవేదనను పట్టించుకోకపోవడం దుర్మార్గం : హరీశ్‌రావు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే.

ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు.

బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు.


కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు.

**స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే**

**కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్న హరీశ్ రావు**

**ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేసే ప్రయత్నం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మిగతా 2లో



ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటు అని విమర్శించారు.

## రాజధాని రైతులకు వార్షిక కౌలు

## రూ.6.64 కోట్లు ఖాతాల్లో జమ

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, భూ యజమానులకు చెల్లించాల్సిన వార్షిక కౌలును ప్రభుత్వం జమ చేసింది. రైతుల బ్యాంకు ఖాతాల లింకేజీ ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక కారణాలు, కొందరు రైతులు ప్లాట్లను విక్రయించడం, మరణించిన రైతుల వారసుల ఖాతాల వివరాలు సకాలంలో అధికారులకు అందలేదు. దీంతో పలువురు రైతుల ఖాతాల్లో 9వ, 10వ, 11వ ఏడాదికి సంబంధించి వార్షిక కౌలు సొమ్ము జమ కాలేదు. ఈ తరహా సమస్యలను పరిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి



ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ).. 495 మందికి అందాల్సిన పెండింగ్ వార్షిక కౌలు రూ. 66,480,402 సంబంధిత రైతులు, భూయజమానుల ఖాతాలలో చేసింది. ఈ మొత్తం నగదులో 9వ, 10వ ఏడాది వార్షిక కౌలుకు సంబంధించి 232 మందికి గాను రూ. 4,08,41,632, అలాగే 11వ ఏడాది వార్షిక కౌలుకు సంబంధించి 263 మందికిగాను రూ. 2,56,38,770 సంబంధిత రైతులు, భూ యజమానుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్టు సీఆర్‌డీఏ కమిషనర్ తెలిపారు.

## రక్షణ ఖర్చు పెంచరా? నాటో నుంచి స్పెయిన్‌ను బహిష్కరించండి

రక్షణ వ్యయాన్ని పెంచడానికి నిరాకరిస్తున్న స్పెయిన్‌ను నాటో నుంచి బహిష్కరించాల్సి రావొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రక్షణ రంగానికి అవసరమైన నిధులు కేటాయించడంలో స్పెయిన్ వెనుకబడిందని ఆయన విమర్శించారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశం అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఖర్చు పెంచకపోవడానికి వారికి ఎలాంటి సాకూ లేదు. కూటమిలో ఒక్క దేశం వెనుకబడింది, అదే స్పెయిన్. నిజం చెప్పాలంటే, బహుశా మీరు వాళ్లను నాటో నుంచి బయటకు పంపేయాలేమో. మీరంతా స్పెయిన్‌తో మాట్లాడటం మొదలుపెట్టాలి. ఎందుకు వెనుకబడ్డారో వాళ్లను అడిగి తెలుసుకోవాలి" అని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి మేరకు, నాటోలోని 32 సభ్య దేశాలు తమ స్థూల జాతీయోత్పత్తిలో (జీడీపీ) 5 శాతాన్ని 2035 నాటికి రక్షణ రంగానికి కేటాయించాలని జూన్‌లో అంగీకారానికి వచ్చాయి. అయితే, ఈ లక్ష్యాన్ని స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో సాంచెజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. "ఈ లక్ష్యం మా సంక్షేమ రాజ్యానికి, మా ప్రపంచ దృష్టికి సరిపడనిది" అని ఆయన స్పష్టం చేశారు. నాటో దేశాల్లో రక్షణ రంగానికి తక్కువగా ఖర్చు చేస్తున్న దేశాల్లో స్పెయిన్ ఒకటిగా ఉంది. గతంలో కూడా ఈ విషయంపై ట్రంప్ స్పందిస్తూ, 5 శాతం లక్ష్యాన్ని వ్యతిరేకిస్తే స్పెయిన్‌పై వాణిజ్యపరమైన ఆంక్షలు విధించాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా నాటో కూటమి నుంచే బహిష్కరించాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి.

## ఆ విమానం కూలిపోవడడానికి కారణం మేమే: పుతిన్

తొలిసారి బహిరంగంగా అంగీకరించారు. ఈ దుర్ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్‌తో బాకూలో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ కీలక ప్రకటన చేశారు. ఏడాది కాలంగా ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైన ఈ ఘటనపై పుతిన్ తాజా అంగీకారం ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 డిసెంబర్ 25న అజర్‌బైజాన్ రాజధాని బాకూ నుంచి 67 మంది ప్రయాణికులతో చెచెన్యాలోని గ్రోజ్నీ నగరానికి బయలుదేరిన అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ విమానం రష్యా గగనతలంలో ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో రష్యా వైమానిక దళం ఉక్రెయిన్‌కు చెందిన డ్రోన్‌లను లక్ష్యంగా చేసుకుని క్షిపణులను ప్రయోగించింది. ఆ క్షిపణులు పౌర విమానానికి అత్యంత సమీపంలో పేలిపోవడంతో, వాటి శకలాలు విమానాన్ని బలంగా తాకాయి. దీంతో విమానం తీవ్రంగా దెబ్బతింది. పైలట్లు అత్యవసరంగా కజకిస్థాన్‌లో ల్యాండ్ చేయడానికి ప్రయత్నించినా విఫలమై విమానం కుప్పకూలింది. ఈ ఘోర ప్రమాదంలో 38 మంది అక్కడికక్కడే మరణించగా, మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు.

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ

సునామీ హెచ్చరికలను జారీ చేశారు. పసిఫిక్ తీరంలో భారీగా అలలు ఎగసిపడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. భూకంపం కారణంగా భూమి కంపించడంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. దీనికి సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

సీఎం చంద్రబాబు పేదలకు దూరం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, "ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజా సంఘాలతో కలిసి 175 నియోజకవర్గాల్లో శుక్రవారం నుంచి వైఎస్సార్‌సీపీ 45 రోజుల పాటు గ్రామ స్థాయి వరకూ ప్రజా ఉద్యమం చేపడుతుంది. సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి రచ్చబండ కార్యక్రమాలు మొదలవుతాయి. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండలో నాయకులు పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పిస్తారు. అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీ చేపట్టి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తారు. నవంబర్ 23న జిల్లా కేంద్రాల నుంచి సేకరించిన సంతకాల పత్రాలను కేంద్ర కార్యాలయానికి పంపిస్తారు. నవంబర్ 24న ఈ పత్రాలు కేంద్ర కార్యాలయానికి చేరుకుంటాయి. అనంతరం పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ నేతృత్వంలో గవర్నర్‌కు కోటి సంతకాలను సమర్పిస్తాం. పార్టీ మాత్రమే కాకుండా, పౌరసమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరుతున్నాం"అని పిలుపునిచ్చారు. ఆరోగ్యశ్రీని కూడా నిర్వీర్యం చేయడాన్ని చూస్తే, చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలు తారస్థాయికి చేరాయని అర్థం అవుతోందని సజ్జల అన్నారు.

## అన్నపర్రు బీసీ హాస్టల్ ఘటన.. మంత్రి సవిత ఆరా..

ఆదేశించారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండమన్నారు. గుంటూరు జిల్లా అన్నపర్రు బీసీ హాస్టల్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై మంత్రి సవిత ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి సవిత ఆదేశాల నేపథ్యంలో బీసీ వెల్ఫేర్ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, కలెక్టర్ తమీమ్ అన్సారియా పెదనందిపాడు పీహెచ్సీకి వెళ్లారు. విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు డైరెక్టర్ మల్లికార్జున మంత్రి సవితకు తెలిపారు. నేటి సాయంత్రానికి విద్యార్థులను డిశ్చార్జి చేస్తారని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండమన్నారు. కాచి చల్లార్చిన తాగునీరు, తాజా ఆహారం మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించారు. తాగునీరు, ఆహారం శాంపిళ్లను వైద్య పరీక్షల కోసం పంపి నివేదిక ఇవ్వాలని మంత్రి సవిత అన్నారు.

## హైదరాబాద్ వరదలకు కారణం నాలాల ఆక్రమణే

భారీ వర్షాలతో హైదరాబాద్ లో వరదలు రావడానికి కారణం చెరువల ఆక్రమణ కాదని.. నాలాల ఆక్రమణే ప్రధాన కారణమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం నగర వ్యాప్తంగా నాలాల ఆక్రమణలను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా నాలాల పునరుద్ధరణకు త్వరలోనే ఓ నోటిఫికేషన్ కూడా విడుదల చేస్తామని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటు అయిన నాటి నుంచి కాపాడిన ప్రభుత్వం ఆస్తుల విలువ రూ.50 వేల కోట్లకుపైనే ఉంటుందని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో రికవరీ చేస్తే.. అందులో ఎక్కువగా పెద్ద తలకాయల నంచి వచ్చాయని కామెంట్ చేశారు. మరో 9 నెలల్లో నగరంలో నాలాల పునరుద్ధరణ ప్రక్రియ పూర్తి చేసి చూపిస్తామని అన్నారు. బతుకమ్మ కుంట 10 ఎకరాలు ఆక్రమణకు గురైతే.. అందులో కనీసం 5 ఎకరాలైనా రికవర్ చేయగలిగామని తెలిపారు. గతంలో నాలాలు విస్తీర్ణంలో పెద్దగా ఉండేవని కాలక్రమేణ అవి పూర్తిగా ఆక్రమణకు గురై కుచించుకుపోయాయని అన్నారు.

## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్.. గెలిస్తేనే పలుకుబడి

నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు. అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే.

## జగన్ ఐదేళ్లలో వేల కోట్లు దోచుకున్నారు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్లలో వేల కోట్లు దోచుకున్నారని.. ఇంకా సరిపోలేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్‌కి ఐదేళ్లు అధికారం ఇస్తే... ఏమి చేయలేక.. ఇప్పుడు తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో జీఎస్టీ 2.0 పీపీపీ విధానం ద్వారా మెడికల్ కాలేజీలని అభివృద్ధి చేస్తే జగన్ అండ్‌కో కు వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో కోర్టు జగన్‌కి మొట్టికాయలు వేసిందని గుర్తుచేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం జగన్‌కి ఇష్టం లేదని ధ్వజమెత్తారు. నిన్న మెడికల్ కాలేజీ మొండి గోడలు చూడటానికే జగన్ వెళ్లారని ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని పేర్కొన్నారు యామిని శర్మ.

# విశాఖను ముంబై తరహాలో అభివృద్ధి చేస్తాం

ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకురాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ..ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తావని ధీమా వ్యక్తం చేశారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు.

మంత్రులుకు దిశానిర్దేశం..

మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదు అనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1,14,824 కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

అమరావతి నిర్మాణ పనులకు వేగం

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ (%జ=ణూ%) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా ఆ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో గాంధీభవన్‌లో ఆయన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. 2018లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్ 50 శాతం మించకుండా చట్టం చేసిందని, అదే ఉరితాడుగా తయారైందని అన్నారు. 2019లో ఎన్నికలు జరిపిన వెంటనే ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కులగణన చేసి జీవో ఇచ్చేదన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే ఎంపిరికల్ డాటా అవసరమని హైకోర్టు చేసిన సూచనతోనే ప్రభుత్వం సైంటిఫిక్‌గా అధ్యయనం చేసి జీవో 9 తీసుకొచ్చిందన్నారు. బిల్లును అసెంబ్లీలో ఆమోదించి పంపితే బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్రం దానిని చట్టం కాకుండా నిలిపివేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కూడబలుక్కొని బీసీల నోటికాడి ముద్దను దూరం చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కోర్టులను, చట్టాలను గౌరవిస్తుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా ఎన్నికలకు వెళ్తామని చెప్పారు.

## ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టినట్లే, ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెరతీశారని హరీశ్ రావు ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, 22 నెలలుగా ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్లీలో డ్రామాలు సృష్టిస్తున్నారు తప్ప, అసలు పోరాటం చేయాల్సిన ఢిల్లీలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే, దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రేవంత్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని హరీశ్ రావు ఆరోపించారు. "55 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలపై కపట ప్రేమ చూపిస్తోంది. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుంది" అని ఆయన సవాల్ విసిరారు. బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆపి, బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హరీశ్ రావు హితవు పలికారు. ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటు అని విమర్శించారు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా? అని హరీశ్‌రావు నిలదీశారు. బిఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే, ఇప్పుడు వలసలు మల్లా మొదలయ్యాయి. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చింది. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను సైతం దారుణంగా వంచించింది. అభయ హస్తం మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంటూ అనేక హామీలు ఇచ్చింది తప్ప, ఇప్పటి వరకు ఒక్కటీ అమలు చేయలేదు. ఏడాదిన్నర పాలన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన అడ్వైజరీ కమిటీ ఏం చేస్తున్నట్లు? గల్ఫ్ కార్మికులు సంక్షోభంలో ఉంటే ఆ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులు, సభ్యులు ఏం చేస్తున్నట్లు? మేనిఫెస్టోలో చెప్పిన ఎన్నారైల సంక్షేమ బోర్డు, గల్ఫ్ సంక్షేమ బోర్డులకు అతీ గతి లేదు. విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తానన్న టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఇప్పటికీ దిక్కులేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి జోర్డాన్‌లో ఉన్న గల్ఫ్ కార్మికులను వెంటనే తెలంగాణకు రప్పించేందుకు కృషి చేయాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మా హయాంలో 17 కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాం

ఖర్చు చేసి ఈ స్థాయికి తీసుకొచ్చాం. ఏటా కేవలం రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే.. కొన్ని కోట్ల మందికి ఆధునిక దేవాలయాల లాంటి వైద్య కాలేజీల ద్వారా పేదవాడికి ఉచితంగా వైద్యం అందుబాటులోకి వస్తుంది. మరి ఆ ప్రభుత్వ మెడికల్ కాలేజీల కోసం ఐదేళ్లలో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేరా? అని చంద్రబాబుని అడుగుతున్నా రూ.2 లక్షల కోట్లు అమరావతిలో పెట్టడానికి సిద్ధపడుతూ.. రూ.70 వేల కోట్లకు టెండర్లు పిలిచామని చెబుతున్నారు. మరి కోట్ల మంది పేదలకు మేలు చేస్తూ.. ఉచితంగా వైద్యమందించే మెడికల్ కాలేజీలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేమంటూ ప్రైవేటువారికి అమ్మేసే కార్యక్రమం చంద్రబాబు హయాంలో జరుగుతోంది. దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ ఆయనకు బుద్ధి రావాలని పోరాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం 'ఇదిగోనయ్యా..! 2022 ఆగస్టు 8న జారీ చేసిన జీవో నం.204. మెడికల్ కాలేజీ నిర్మాణానికి జీవో ఇవ్వలేదంటూ స్పీకర్ పదవిలో ఉంటూ అబద్ధాలు చెప్పినందుకు ఆ పదవికి నువ్వు అర్హుడివేనా? ఆలోచించుకో...! తప్పుడు మాటలు చెబుతూ, ప్రజల్ని తప్పుదోవ పట్టించే కార్యక్రమంలో చంద్రబాబుతో చేతులు కలిపినందుకు తలదించుకోవాలి..' నర్సీపట్నం నియోజకవర్గం భీమబోయినపాలెం మెడికల్ కాలేజీ వద్ద మీడియాతో వైఎస్ జగన్ నర్సీపట్నానికి సంబంధించిన సీనియర్ నాయకుడు, సీనియర్ ఎమ్మెల్యే, స్పీకర్ పదవిలో ఉంటూ... చంద్రబాబులా తప్పుడు మాటలు మాట్లాడుతూ అబద్ధాలు చెబుతున్నారు. తాను కూడా చంద్రబాబు కంటే నాలుగు ఆకులు తక్కువ కాదు అని నిరూపించుకుంటున్నారు. స్పీకర్‌కు చెబుతున్నా... అబద్ధాలతో ప్రజల్ని మోసం చేయడం ఎంత వరకూ ధర్మమని అడుగుతున్నా. క్షమాపణ చెబుతావా? ఈ మెడికల్ కాలేజీకి జీవో లేదని అంటారా.. ఇదిగోనయ్యా.. ఆగస్టు 8, 2022న జారీ చేసిన జీవో నం.204. చంద్రబాబు జూన్ 2024లో అధికారంలోకి రాగా సెప్టెంబర్ 3న ఒక మెమో జారీ చేశారు. మొత్తం 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ఆపాలంటూ మెమో జారీ చేశారు. అన్ని మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు చంద్రబాబు సీఎం అయినప్పటి నుంచి వదిలేసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ మెడికల్ కాలేజీలకు నిధులు లేవని చెబుతున్నారు. అయ్యా చంద్రబాబూ..! ఇక్కడ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, స్పీకర్‌కు కూడా చెబుతున్నా. నాబార్డ్ ఫండ్స్ అప్పట్లోనే ఈ ప్రాజెక్టులకు టై%-%అప్ చేశాం. నాబార్డ్ ఫండ్స్ మాత్రమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కేటగిరీలో ఈ మెడికల్ కాలేజీల్ని చేర్చాం. "పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు ఉద్దేశించిన వైద్య కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను రచ్చబండ సాక్షిగా ప్రజలకు వివరిస్తాం. దీన్ని నిరసిస్తూ శుక్రవారం నుంచి రచ్చబండ కార్యక్రమాన్ని చేపడతాం. నవంబరు 24 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్‌కు అందచేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా మేం శ్రీకారం చుట్టిన 17 కొత్త మెడికల్ కాలేజీల్లో మా హయాంలోనే దాదాపుగా ఏడు కాలేజీలు పూర్తి కాగా ఐదు చోట్ల మా ప్రభుత్వంలోనే తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. పులివెందుల మెడికల్ కాలేజీకి ఎంబీబీఎస్ సీట్లను కేటాయిస్తే, మాకు వద్దంటూ సీఎం చంద్రబాబు లేఖ రాశారు. పేదలకు చేరువలో ఉచితంగా మెరుగైన వైద్యం కోసం ఉద్దేశించిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి నాబార్డుతో పాటు కేంద్రం నుంచీ వడ్డీ లేని నిధులను మా ప్రభుత్వంలో టై-అప్ చేశాం. కేవలం ఏటా రూ.1,000 కోట్ల చొప్పున రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే ఆ కాలేజీలు పూర్తవుతాయి. అది కూడా చేయలేకపోతే చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క రంగం బాగుపడలేదు. విశాఖలో షాపులను తొలగించి 32 వేల మందిని రోడ్డున పడేశారు. గిరిజన విద్యార్థుల హాస్టళ్లలో మా ప్రభుత్వం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ సర్కారు కనీసం ఫిల్టర్లను కూడా మార్చడం లేదు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు చెల్లించడం లేదు. విశాఖ స్టీలు ప్లాంటులో 32 విభాగాలను ప్రైవేటుపరం చేస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే స్టీలు ప్లాంట్ కార్మికులకు షోకాజ్ నోటీసులు జారీచేస్తున్నారు..' అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపడ్డారు. నర్సీపట్నంలో దమ్ము, ధైర్యం ఉంటే దాన్ని చూపించాలంటూ స్పీకర్ విసిరిన సవాల్‌పై ఘాటుగా ప్రతిస్పందించారు.

## ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది... పాత విధానంలోనే కొనసాగించాలి

ప్రవేశపెట్టడం వెనుక, పేదలకు సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా చంపేసే దురుద్దేశం దాగి ఉందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ఆరోగ్యశ్రీని ఒక దైవవరంగా తీసుకొస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని నిర్వీర్యం చేస్తూ రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని షర్మిల విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,700 కోట్ల బకాయిలు పేరుకుపోవడం వల్లే, ఆయా ఆసుపత్రులు సమ్మెకు దిగాయని, నెల రోజులుగా ఓపీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇది ప్రజారోగ్యంపై ప్రభుత్వాని కున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు దానిని కేవలం 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెట్టడం మోసగించడమేనని షర్మిల ఆరోపించారు. "రూ.2.5 లక్షలు దాటితే మళ్లీ ఆరోగ్యశ్రీ కింద ఇస్తామనడంలో ఆంతర్యం ఏమిటి? ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వ పథకాన్ని బలి చేస్తున్నారా?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.4 వేల కోట్లు కేటాయించడానికి వెనుకాడే ప్రభుత్వం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వేల కోట్లు ఎలా దోచిపెడుతుందని నిలదీశారు. దేశంలో ప్రైవేట్ బీమాను అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికే మళ్లాయని షర్మిల గుర్తుచేశారు. ప్రైవేట్ బీమా వల్ల ప్రజలపై భారం తప్ప ప్రయోజనం లేదని ఆ రాష్ట్రాలు గ్రహించాయని తెలిపారు. ఇంతకాలం విజయవంతంగా నడుస్తున్న ట్రస్ట్ విధానాన్ని పక్కనపెట్టి, ప్రైవేట్ బీమాను ఎందుకు తీసుకొస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ బీమాకు అనుసంధానించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కోరారు. ఆసుపత్రులకు ఉన్న రూ.2700 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేసి, వైద్య సేవలు పునరుద్ధరింపజేయాలని ఆమె డిమాండ్ చేశారు. కూరగాయల పంటల విస్తీర్ణం పెంచడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని నిర్ణయించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం రూపొందించిన 'తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన అభివృద్ధి ప్రణాళిక%-%2035'ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. వచ్చే పదేళ్లలో అనుసరించాల్సిన అభివృద్ధి ప్రణాళికను రూపొందించడంపట్ల విశ్వవిద్యాలయ వీసీ డాక్టర్ డి. రాజి రెడ్డి, డాక్టర్ ఎ. భగవాన్, డాక్టర్ జి.పి. సునందిని సీఎం అభినందించారు. వచ్చే ఐదేళ్లలో రూ.921.40 కోట్లను సాగు పెట్టుబడిగా యూ నివర్సిటీ ఈ ప్రణాళికలో పేర్కొంది. అలాగే రూ. 942.50 కోట్లను బిందుసేద్యం కోసం పెట్టుబడిగా కేటాయించాలని నిర్దేశించింది. తద్వారా రూపాయి పెట్టుబడికి 4 రూపాయల లాభం పొందే అవకాశం ఉందని ప్రణాళిక పేర్కొంది. తా ము రూపొందించిన సాంకే తిక పరిజ్ఞానాన్ని ప్రస్తుత పంటల విస్తీర్ణంలో అమలు చేయడం వల్ల ఏటా రూ. 1,341 కోట్ల మేర ఉత్పత్తి విలువను సాధించవచ్చని అంచనా వేసింది. జామ, బొప్పాయి, అరటి, సపోటా, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, ద్రాక్ష, ఖర్జూరం అంజీర్, నేరేడు, ఉసిరి, సీతాఫలం మొదలైన పండ్ల పంటలను 1.32 లక్షల ఎకరాల్లో 2030 వరకు ఎంపిక చేసిన జిల్లాల్లో సాగు చేయవచ్చని పేర్కొంది. అలాగే 2.45 లక్షల ఎకరాల్లో కూరగాయలను పండించేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఎంపిక చేసిన జిల్లాల్లో టమాటా, వంగ, క్యారెట్, క్యాబేజ్, దోస, బెండ, కాకర, చిక్కుడు పంటల విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలని పేర్కొంది. ఆఫ్ సీజన్ కూరగాయలు పెంపకంపై విశ్వవిద్యాలయం తయారు చేసిన ప్రణాళిక అమలు పరచాలని, సంవత్సరం వంటి పద్ధ తులను అవలంబించాలని ఈ ప్రణాళిక స్పష్టం చేసింది.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టండి

ఎర్రవల్లి నివాసంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కె. చంద్రశేఖర్‌రావు కీలక భేటీ నిర్వహించారు. తాజ పరిణామాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో చర్చించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిన తీరును ప్రజల్లో ఎండగట్టాలని కేసీఆర్ ఆదేశించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని.. అసెంబ్లీ లోపలా, బయటా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించినా జీవోకు చట్టబద్ధత సాధించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేలా త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సన్నద్ధతపైనా ఈ భేటీలో కేసీఆర్ సమీక్షించారు. ఐదుగురు మాజీ మంత్రుల నేతృత్వంలో ఏర్పాటైన వార్ రూమ్ పనిచేయాల్సిన తీరుపై ఆయన దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ ఎంపికైన నేపథ్యంలో ఆ పార్టీ అనుసరించే వ్యూహం, అభ్యర్థి బలాబలాలను విశ్లేషించి పలు సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడినందున గ్రామీణ ప్రాంత నేతలు, కేడర్‌ను కూడా జూబ్లీహిల్స్ ప్రచారంలో భాగస్వాములను చేయాలని కేసీఆర్ ఆదేశించారు. దీంతో ఉపఎన్నిక ప్రచార వ్యూహానికి తుదిరూపు ఇచ్చేందుకు కేటీఆర్, హరీశ్‌రావు ఒకట్రెండు రోజుల్లో పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో భేటీ కానున్నారని సమాచారం.

# పేద , బడుగు , బలహీన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన నాయకుడు చంద్రబాబు

**- ముఖ్యమంత్రిగా 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు**

**- మరో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేయాలని ఆకాంక్షించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

**- కావలి : గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన నాయకుడని, రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతిగా నిలిచారని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశల రూపకర్తగా, అభివృద్ధి శిల్పిగా, టెక్నాలజీ రాష్ట్రానికి పునాది వేసిన నేతగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గర్వకారణమైన రోజని, అభివృద్ధి అనే పదానికి అర్థం చెప్పిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారన్నారు. సామాన్య స్థాయి నుంచి అసమాన్యమైన నాయకుడిగా ఎదిగి, తెలుగువారి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేశారన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, యువత భవిష్యత్తు కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఎన్నో అవమానాలు, ఒడిదుడుకులు ఎదురైనా వెనుదిరగని ధైర్యం, దూరదృష్టి, కష్టపడే స్వభావం చంద్రబాబు నాయుడు ని ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలబెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రాష్ట్రాన్ని టెక్నాలజీ, పరిశ్రమ, విద్య, వ్యవసాయం అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన నాయకుడు ఆయనే అని, రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు తీయడానికి కారణమైన వ్యక్తి మన సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు అని ఆయన అన్నారు. ఇలాంటి దూరదృష్టి గల నాయకుడి సాన్నిధ్యంలో పని చేయడం నాకు గౌరవంగా ఉందన్నారు. ఆయన శిష్యునిగా, ఆయన ఆలోచనలను అమలు చేసే అవకాశాన్ని పొందడం నా జీవితంలో గొప్ప భాగ్యం అన్నారు. మా అభివృద్ధి ప్రదాతకు కావలి ప్రజానీకం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఆయనకు దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మరో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని నడిపిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కావలి ప్రజానీకం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శుభాభినందనలు, ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు..

# ఏనుగు దాడిలో రైతులకు నష్టపరిహారం చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల...

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్ చిత్తూరి**



రేణిగుంట మండలంలోని మామండూరు గ్రామంలో ఏనుగు దాడితో నష్టపోయిన రైతులకు ఉపశమనం మామండూరు గ్రామ పరిధిలో ఏనుగులు మామిడి తోటలపై దాడి చేసి తీవ్ర నష్టం కలిగించాయి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా మామండూరు గ్రామంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం 16 మంది రైతులకు మొత్తం రూ. 2,25,500 విలువైన చెక్కులు అందజేశారు ఈ ఘటనలో పంటలు ధ్వంసం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు రైతులకు ఉపశమనం కలిగిస్తూ ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసింది భవిష్యత్తులో ఏనుగు దాడులు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ మరియు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల

**సీనియర్ కార్యకర్త అయినా ఖాదర్ భాషా కీ అరుదైన గౌరవం**

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు : రిపోర్టర్: రంజిత్ చిత్తూరి**



అట్టహాసంగా జరిగిన శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాద్దరు బాషా మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మరియు కోలా ఆనంద్
అతి సామాన్యమైన వ్యక్తికి ఇంతటి పదవి ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేసిన శ్రీకాళహస్తి ప్రజలు నిజాయితీకె బొజ్జల కుటుంబం పెద్దపీట వేస్తారని మరోసారి రుజువు చేసిన ఎమ్మెల్యే బొజ్జల మైనారిటీలను చైర్మన్గా చేసిన బొజ్జల కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ముస్లిం మైనారిటీ సోదరులు శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్నగారు నుంచి మా కుటుంబానికి అండగా ఉండి టీడీపీ పార్టీకి విధేయుడుగా ఉన్న సీనియర్ కార్యకర్త అతి సామాన్యమైన వ్యక్తి మా కుటుంబ సభ్యుడైనటు వంటి ఖాదర్ భాషా చైర్మన్గా చూడడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన మాతోటి కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు, టౌన్ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి బ్యాంకు అభివృద్ధికి పాటుపడి తద్వారా శ్రీ కాళహస్తి ప్రజలకు లబ్ధి చేకూరేలా పనిచేయాలని కోరారు, ఇదే రీతిలో రాబోయే రోజులలో కూడా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ప్రతి ఒక్కరిని ఉన్నత స్థాయిలో నిలబెడతానని తెలిపారు

# బీకేటీ బెల్లం కోటయ్య పొగాకు కంపెనీలో అగ్నిప్రమాదం

**- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**సింగరాయకొండ గాయత్రి వార్తలు:**

సింగరాయకొండ సమీపంలో ఉన్న బీకేటీ బెల్లం కోటయ్య పొగాకు కంపెనీ ఫ్యాక్టరీలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీలోని ఏ మరియు 'బి' బ్లాకులలో మంటలు విపరీతంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయం.సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మరియు ఫ్యాక్టరీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చే చర్యలు ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.ఎస్. సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపి, ప్రమాదానికి గల కారణాలను తక్షణం గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, అగ్నిప్రమాదానికి గల కారణాలను



తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతోందన్నారు. ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అన్ని సంస్థలకు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పోలీస్ సిబ్బంది మరియు అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావడానికి శ్రమిస్తున్నారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరి, జరుగుమల్లి ఎస్సై మహేంద్ర పాల్గొన్నారు.

# వంతెన వద్ద భారీ రంధ్రం.

**- 20 రోజులు దాటుతున్న చర్యలు శూన్యం**

**చీమకుర్తి గాయత్రి వార్తలు:**

సంతనూతలపాడు సమీపంలో పెదగచ్చులు వంతెనకు భారీ రంధ్రం ఏర్పడి 20 రోజులు దాటినను ఆర్ అండ్ బి.అధికారులు నేటి వరకు స్పందించకపోవడం వల్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఈ వంతెన వద్ద పెద్ద హోల్ ఏర్పడటము వల్ల వన్ సైడే వాహనాలు నేడు పయనిస్తున్నవి. దీనివల్ల మరింత ప్రమాదకరంగా మారినది. రాత్రి వేళల్లో ప్రయాణం దీనివల్ల మరింత ప్రమాదకరంగా మారింది. రామతీర్థం




వైపు నుండి ఓవర్ లోడ్ తో గ్రానైట్ రాళ్లతో తరచూ ఇదే రూట్లో వాహనాలు పయనిస్తాయి. దీనివల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో చెప్పరాని పరిస్థితి ఏర్పడినది. వాహనదారులు మరింత ఆందోళనతో ఈ రహదారిలో ప్రయాణం చేస్తున్నారు. ఇక సంతనూతలపాడు సమీపంలోని ఏండ్లూర్ డొంక వద్ద గల మరొక వంతెన బాగా దెబ్బతిన్నది. ముఖ్యంగా ఈ వంతెన సమీపంలో ఆర్ అండ్ బి రహదారి మార్జన్ లో ఒక మినీ చెరువులా పెద్ద కాలవ ఏర్పడినది. వీటిలో ఇప్పటికే పలు వాహనాలు బోల్తా పడి ప్రమాదాలు చోటుచేసుకున్నవి. వంతెన రెండు వైపులా ప్రహరీ గోడలు పూర్తిగా పడిపోయినవి. ఇక రహదారి మరింత అద్వాన స్థితికి చేరుకున్నది. ఆర్ అండ్ బి అధికారులు. నేటి వరకు స్పందించిన దాఖలాలు లేవు. రాత్రి వేళల్లో దెబ్బతిన్న ఈ రెండో వంతెన వద్ద ప్రయాణం మరింత నరకంగా మారినది. ఇటీవల సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దెబ్బతిన్న ఈ వంతెన వద్ద స్వచ్ఛందంగా రహదారికి మరమ్మతులు నిర్వహించారు. అయితే గ్రానైట్ హెవీ వాహనాలు ప్రయాణం వల్ల కొద్దిరోజులకే మరలా రహదారి యథా స్థితికి చేరుకున్నది. ఇకనైనా కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి దెబ్బతిన్న వంతెనలకు మరమత్తులు నిర్వహించి ప్రమాదాలు నివారించవలసిందిగా వాహనదారులు కోరుతున్నారు.

# మాలకొండలో గాలి కుంటువ్యాధి నివారణటీకాలు

**వలేటివారిపాలెం.గాయత్రి వార్తలు:**

వలేటివారిపాలెం మండలం లోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో గల గోశాలలో ఉన్నా 125 ఆవులకుశు క్రవారం గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమం మండల పశు వైద్యాధికారి సుదర్శి. సుధాకర్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 13200 గాలి కుంటు టీకాలకు గాను 11350 టీకాలు ప్రతి గ్రామములో రైతు సేవా కేంద్రంలో ఉన్నా పశు వైద్య సహాయకులతో నిర్వహించడం జరిగిందని దానిలో భాగముగా శుక్రవారం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానములో గోశాలలో 125 ఆవులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ను పరివేక్షణకు విచ్చేచిన ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు మాట్లాడుతూ
లింగసముద్రం, వలేటివారి పాలెం రెండు మండలాలకు కలిపి 27800 టీకాల లక్షము కాగా 90శాతం పూర్తి చేశామని అన్నారు. గత నెల 15తేదీ



మొదలైన టీకాల కార్యక్రమం ఈనెల 15 తో ముగుస్తుందని అన్నారు. ఇంకా ఎక్కడైన గాలి కుంటు నివారణ టీకాలు తమ పశువులకు చేయనట్లు అయితే ఆయా గ్రామములో మా సిబ్బంది దృష్టికి తీసుకొస్తే వెంటనే టీకాలు చేయించగలమని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఆలయ సూపర్డెండంట్ ప్రసాద్ పశు వైద్య సిబ్బంది తిరుణ్, అశోక్, కొండారెడ్డి, చౌడయ్య, వెంకటరావు, ప్రవీణ్, మనోహర్ పాల్గొన్నారు

# ఎస్పీ ఆదేశాలతో పోలీసులు ప్రత్యేకతనిఖీలు

**కనిగిరి గాయత్రి వార్తలు:**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పామూరు, కనిగిరిలో పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్ తో పేలుడు పదార్థాలు, గంజాయి కనుగొనేందుకు జాగిలం-చీతతో పాటు స్థానిక పామూరు, కనిగిరి పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు.పామూరు ఆర్టీసీ బస్టాండ్ ,పార్శిల్ సెంటర్ లలో అలాగే ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అనుమానాస్పద వస్తువులు, లగేజీలను పార్కింగ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కనిగిరిలో ఆర్టీసీ కార్గో పాయింట్, కార్ స్టాండ్, మంగళమాన్యం, దరువు, గార్లపేట ప్రాంతాలలో ఉన్న గంజాయి



వ్యాపారుల అనుమానిత ఇళ్లలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. క్రాంతి నవత ??ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో కూడా తనిఖీలు నిర్వహించారు. పామూరు కనిగిరి బస్టాండ్ లోపల ప్రయాణీకుల బ్యాగులను పరిశీలించగా, అనుమానం కలిగిన ప్రయాణికుల బ్యాగులను తెరిపించి పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన ప్రయాణికుల గుర్తింపు కార్డులపై ఉన్న చిరునామాలను పరిశీలించి వారి వివరాలను సేకరించారు.బస్టాండ్ లోని పార్సిల్ సర్వీస్ సెంటర్‌లను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలకు విరుద్ధంగా వచ్చే పార్సిళ్లను స్వీకరించవద్దని అక్కడి సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద పార్సిళ్లు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలీసులకు ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పటిష్టమైన భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ తనిఖీలలో పామూరు ఇన్స్పెక్టర్ భీమా నాయక్, కనిగిరి ఇన్స్పెక్టర్ ఖాజావలి, పామూరు ఎస్సై కిషోర్, కనిగిరి ఎస్సై శ్రీరామ్, డాగ్ హ్యాండ్లర్ విద్య సాగర్ సిబ్బంది పాల్గొన్నారు.
6

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి


**కందుకూరు గాయత్రి వార్తలు:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను ఎమ్మెల్యే ఇంటూరి మర్యాదపూర్వకంగా కలిశారు.నెల్లూరులో విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు నియోజకవర్గ పరిస్థితులను వివరించారు



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు

**గాయత్రి వార్తలు:**
కప్పాడ్ గ్రామంలో మల్ల రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన బొప్పనపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సింలు(జేసిబి), సోదరడి కూతురి మొదటి పుట్టిన రోజు సందర్భంగా హాజరై చిన్నారి దీవించిన శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు , ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,రాజ్ కుమార్,వీరన్న పటేల్,నర్సింలు, శశి వర్ధన్ రెడ్డి ,విజయ్ పటేల్,వినోద్,దత్త రెడ్డి , తీమోతి,ప్రభాకర్,నవాజ్ రెడ్డి,సయిూద్ ,విష్ణు , రవి ,సత్తార్,సుకుమార్, డ్యానియాల్ తదితరులు




# నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన ఎస్సై క్రాంతి పటేల్

**గాయత్రి వార్తలు:**



ఈరోజు నుండి తెలంగాణ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల భాగంగా మొదటి విడత నామినేషన్ల పర్వం మొదలైంది నామినేషన్లలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అభ్యర్థులు రావాల్సిన మరియు పాటించవలసిన చర్యలకు అనుగుణంగా రహదారి పొడవున బోర్డర్స్ ఏర్పాటు చేయడం.అందులో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పరిసర ప్రాంతాలను ఎస్సై క్రాంతి పటేల్ పరిశీలించడం జరిగింది

# జిల్లా ప్రెస్ క్లబ్ ముఖ్య సమావేశం

**- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో సమావేశం**

**గాయత్రి వార్తలు:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, భూపేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉగ్ర

**- ఎమ్మెల్యే కు అభినందనలు తెలిపిన బైరెడ్డి, దారపనేని**

**కనిగిరి గాయత్రి వార్తలు:**



కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి 2 కోట్ల 80 లక్షలు సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పామూరు పట్టణానికి ఎంజిఎన్ఆర్ జిఎస్ విధులతో ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి పామూరు పట్టణంలో విస్తారంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని జరిపించారు. నెల్లూరు రోడ్డులోని మయూరి లాడ్జి దగ్గర నుండి బైపాస్ వరకు సింగిల్ సిమెంట్ రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం హర్షించదగినదని వారు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని నియోజకవర్గం ప్రజలు ప్రశంసిస్తున్నారని దారపనేని, బైరెడ్డి పేర్కొన్నారు.

# గురుకుల పాఠశాలలో జీఎస్టీ పై అవగాహన

**కొండపి గాయత్రి వార్తలు:**
కొండపి మండలం లోని గురుకుల పాఠశాలలోని జీఎస్టీ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమంలో ఈరోజు వీక్ 4 సందర్భంగా గురుకుల పాఠశాలలో ఎలక్ట్రికల్ సామాన్లు జిఎస్టి ఎంత తగ్గింది జిఎస్టి రాకముందు ఎంత అమౌంట్ ఉంది అనే దానిపై కొండపిలోని సాయి హితేష్ ఫర్నిచర్స్ శిరిడి సాయి ఫర్నిచర్ శ్రీ వెంకటేశ్వర స్టీల్స్ అండ్ ఎలక్ట్రికల్ హోమ్ నీడ్స్ వారు ఈ ప్రోగ్రాం లో పాల్గొని షాపుల్లో అమ్మే వస్తువులను టీవీ ఫ్రిజ్ వాషింగ్ మిషన్ కుక్కర్ మిక్సీలు తదితర ఎలక్ట్రికల్ సంబంధించిన వస్తువుల్ని అక్కడికి తీసుకువచ్చి జిఎస్టి రాకముందు ఎంత ధర ఉంది జిఎస్టి వచ్చిన తర్వాత ఎంత ధర తగ్గింది అనేదాని గురించి అక్కడ ఉన్న పాఠశాల ప్రిన్సిపల్స్ కి పిల్లలకు పబ్లిక్కు తెలియజేసి అవగాహన కల్పించారు జీఎస్టీ ప్రభుత్వం అందరికీ అందుబాటులో తీసుకురావడం ఎంతో ఆనందకరంగా ఉందని ఇంచార్జ్ఎంపీడీవో తెలియజేశారు ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిఎస్టి వల్ల ప్రతి ఒక్కరు ఎలక్ట్రికల్ వస్తువులు కొనే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందకరంగా ఉందని తెలియజేశారు పాఠశాల సిబ్బంది వస్తువులపై జిఎస్టి ఎంత తగ్గిందో అనే దాని పై షాపు యజమాలకు వివరంగా తెలియచేజినార ని ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ లు, గురుకుల పాఠశాల సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 7




# గర్భిణీ, బాలింతలకు పౌష్టి కాహారం తప్పనిసరి.

**- సూపర్వైజర్ సునీత.**

**వలేటివారిపాలెం గాయత్రి వార్తలు:**
గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. శుక్రవారం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటివారిపాలెం 2 సెక్టార్ లో సిడిపిఓ సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన పోలినేనిపాలెం గ్రామంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని పురుషులందరినీ సమావేశపరిచి ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అని బాల్యం నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు కూరగాయలు మన ఆహారంలో వినియోగించుకోవాలని అన్నారు.నూనె ఉప్పు చక్కెర వాడకం తగ్గించాలని మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డని అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేపించాలని గ్రామంలోని లబ్ధిదారులందరూ అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే సర్వీసెస్ ని అందరూ ఉపయోగించుకోవాలనిఅన్నారు. పిల్లలందరికీ ఆధార్ కచ్చితంగా తీయించాలని అవగాహన కల్పించి వారి చేత న్యూట్రిషన్ ప్రతిజ్ఞని చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత అంగన్వాడి వర్కర్స్ కృష్ణకుమారి,అరుణ అంగన్వాడీ హెల్పర్ మల్లేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు



# సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**అమరావతి గాయత్రి వార్తలు:**
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గ్రామ, వార్డు సచివాలయాలు వాలంటీర్ల శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు శాంతియుత నిరసనలు చేస్తున్న నేపథ్యంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించారు. అనంతరం నేడు వెలగపూడి సచివాలయంలో ఉద్యోగ సంఘ నేతలు మంత్రి స్వామిని కలసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కూటమి కృషి చేస్తోందన్నారు. అన్ని అంశాలు పరిశీలించి ఉద్యోగులందరికీ మంచి చేస్తామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. 14



# ప్రత్యేక అలంకరణలో మానసా దేవి

**- ఘనంగా కాలస్వరూప సౌరీ శాంతి వ్రత మహోత్సవం**

**వరికుంటపాడు గాయత్రి వార్తలు:**
వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఘనంగా కాలస్వరూప సౌరీ శాంతి వ్రత మహోత్సవం చల్లా మాల కొండయ్య , రమణమ్మ దంపతుల 90 వసంతాల వేడుక అత్యంత వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత మంగళస్థానంతో పూజను ప్రారంభించి గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనము, ఆచార్య, దంపతి, రుత్విక్ వరుణ్ పంచాంగ ఉపన్యాసం, అంకురారోపణ, మహా మండప షష్టి మహోత్సవ సమేత కాలస్వరూప శౌరి ఆవాహనం, సూర్య నమస్కారాలు మహా మృత్యుంజయ, మహా సౌర మూల మంత్ర జపం, ఆవాహిత హెూమాలు రుద్ర మృత్యుంజయ నవగ్రహ చతుర్వేద హవనాలు మహా నివేదన తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులయ్యారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలు విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా అలంకరించారు.



# కల్తీ మద్యం విక్రయాలపై, ధ్వజమెత్తిన రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి

**కనిగిరి గాయత్రి వార్తలు:**
వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి సూచనలతో ఒంగోలు జిల్లా అధ్యక్షులు దర్శి ఎంఎల్ఏ భూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి సహకారం తో శుక్రవారం స్థానిక ఒంగోలు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం పై చేసిన ధర్నాలో వైసిపి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యపానం తో ఎంతోమంది ప్రాణాలు తీస్తూ ఆడబిడ్డలకు పసుపు కుంకుమలు లేకుండా చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి అతి త్వరలో రాష్ట్ర ప్రజలందరూ తగిన బుద్ధి చెప్తారని రాష్ట్రం కల్తీ మద్యం దొరుకుతున్న ఎటువంటి చర్యలు తీసుకోనీ కూటమి ప్రభుతం కల్తీ మద్యాన్ని నివారించాలని లేనీ యెడల ఇకపై మరెన్నో ధర్నాలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ పోరాటం లో పాల్గొన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు దుంప రమణమ్మ,పులి శాంతి ,గాయం సావిత్రి ,జమిళ బేగం ,పందిటి లక్ష్మి , సవరం రత్తమ్మ జిల్లా పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

